# లేబర్ కార్యాలయంలో దళారులను అరికట్టాలి: ఐఎఫ్టియు

4





కెరటం
( సామాన్యుడి ఆయుధం ) న్యూస్
శుక్రవారం 02, ఆగష్టు 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ




## ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణపై సుప్రీంకోర్టు

# తీర్పు హర్షనీయం

- పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ ఎంపీ రవిచంద్ర
- ఈ అంశంపై బీఆర్ఎస్ మొదటి నుంచి కట్టుబడి ఉంది... ఎంపీ రవిచంద్ర
- బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, వర్గీకరణకు మద్దతుగా గతంలో ప్రధాని మోడీకి స్వయంగా లేఖ ఇచ్చారు: ఎంపీ రవిచంద్ర

**ఢిల్లీ బ్యూరో, కెరటం న్యూస్**

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర చెప్పారు. ఈ తీర్పుతో మాదిగలు చేసిన పోరాటం ఫలించిందన్నారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు బీఆర్ఎస్ చిత్తశుద్ధితో కృషి చేసిందని ఒక ప్రకటనలో ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. ఈ అంశంపై మిగతా రాజకీయ పార్టీలు ఓట్ల కోసం నాటకాలు ఆడాయని, రాజకీయం చేశాయని, ఎస్సీలను మోసం చేశాయని వ్యాఖ్యానించారు. మా పార్టీ అధినేత, మిగతా 2లో..

# గడ్డకట్టిన సిమెంట్, డస్ట్ పౌడర్...




- నాసిరకంగా గిరిజన భవనం నిర్మాణం
- పట్టించుకోని ఐటిడిఏ, గిరిజన శాఖ అధికారులు
- నాసిరకం పనులుపై విచారణ చేయాలి
- తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం

5

# సీఎం రేవంత్ వ్యాఖ్యలకు ఖమ్మంలో బీఆర్ఎస్ నిరసన

3



## రఘునాథపాలెంలో స్వామి నారాయణ

# ట్రస్టు గురుకుల విద్యాలయం

- మంత్రి తుమ్మల



**రఘునాథ పాలెం, కెరటం న్యూస్ ప్రతినిధి**

ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలంలో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో స్వామి నారాయణ ట్రస్టు ఆధ్వర్యంలో గురుకుల విద్యాలయం కొలువుదీరనుండటంతో విద్యార్థులకు విలువలతో కూడిన విద్య అందుబాటులోకి రానుందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రఘునాథపాలెం మండలంలో 13.07 ఎకరాల విస్తీర్ణంలో కేజీ నుంచి 12 వ తరగతి వరకు గురుకుల విద్యాలయం నెలకొల్పడానికి మార్కెట్ ధరకు భూమిని కేటాయించినందుకు గానూ ముఖ్యమంత్రి మిగతా 2లో..

# రుణమాఫీ విషయంలో సమన్వయంతో పనిచేయాలి

- రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల

5



# ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణపై సుప్రీంకోర్టు

# తీర్పు హర్షనీయం

(మొదటిపేజీ తరువాయి..)




తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు మాత్రమే ఈ అంశాన్ని రాజకీయంగా కాకుండా సామాజిక న్యాయంలో భాగంగా చూసి సంపూర్ణ మద్దతునిచ్చారని ఎంపీ వద్దిరాజు పేర్కొన్నారు.రాష్ట్ర ఏర్పాటు జరిగిన తొలి నాళ్లలోనే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణపై అసెంబ్లీలో తీర్మానం చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.. నేను రాజ్యసభ సభ్యులుగా ఎంపికైన తొలినాళ్లలో నాతో స్వయంగా కలిసిన మంద కృష్ణ మాదిగ వర్గీకరణ బిల్లు పై రాజ్యసభలో మాట్లాడవాల్సిందిగా కోరడం జరిగింది... కేసీఆర్ సీఎం హెూదాలో స్వయంగా ఢిల్లీ వెళ్లి ప్రధాని నరేంద్ర మోడీని కలిసి రిజర్వేషన్ల వర్గీకరణకు అనుకూలంగా లేఖ ఇచ్చారని ఎంపీ రవిచంద్ర వివరించారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు సంబంధించిన అంశంలో అధికారం రాష్ట్రాలకు అప్పజెప్పడం సముచితంగా ఉంటుందని కేసీఆర్ గతంలో కోరడాన్ని ఎంపీ వద్దిరాజు ప్రస్తావిస్తూ.. అత్యున్నత న్యాయస్థానం కూడా ఇదే పేర్కొనడం హర్షణీయమన్నారు. అందుకు అనుగుణంగా రాష్ట్రాలకు అధికారం కల్పించటం శుభపరిణామన్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును గౌరవిస్తూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వర్గీకరణ ప్రక్రియను ప్రారంభించాలని. ఇప్పుడు నిర్వహించే ఉద్యోగ అవకాశాలలో ఈ రిజర్వేషన్ అమలు చేయాల్సిందిగా ఎంపీ రవిచంద్ర కోరారు.

# రఘునాథపాలెంలో స్వామి నారాయణ

# ట్రస్టు గురుకుల విద్యాలయం

(మొదటిపేజీ తరువాయి..)

రేవంత్ రెడ్డికి మంత్రి తుమ్మల గురువారం కృతజ్ఞతలు తెలిపారు. అత్యున్నత ప్రమాణాలతో అంతర్జాతీయ విద్యాసంస్థల కన్నా తక్కువ ఫీజుల తోనే సీబీఎస్ ఈ సిలబస్ తో విద్యాలయం కొలువుదీర బోతోందన్నారు. స్వామి నారాయణ గురుకుల ట్రస్ట్ భారతీయ సంస్కృతి ప్రతిభింబించే విధంగా ఉంటుందన్నారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెంజిల్లాలతోపాటు పక్కనే ఉన్న జిల్లాల్లోని 500 మంది విద్యార్థులకు విలువలతో కూడిన విద్య అందుతుందని అభిప్రాయపడ్డారు. స్వామినారాయణ్ గురుకుల ట్రస్ట్ గత 77 సంవత్సరాల పైగా సామజిక సేవలో నిమగ్నమై ఉందన్నారు. దేశ వ్యాప్తంగా 58 గురుకుల విద్యాసంస్థలను స్థాపించడంతోపాటు అమెరికా, బ్రిటన్,కెనడా, ఆస్ట్రేలియా దేశాలలో గురుకులాలను ఏర్పాటు చేసి అత్యున్నత ప్రమాణాలతో ఇంటర్నేషనల్ విద్యా సంస్థల కన్నా తక్కువ ఫీజులతోనే చక్కని వసతి, భోజన సదుపాయాలు ఏర్పాటు చేసింద న్నారు. డేస్కాలర్ విద్యార్థులకు రవాణా సౌకర్యాలు కల్పిస్తున్నారని మంత్రి కొనియాడారు. జాతీయ స్థాయి విద్యా రంగంలో పలు అవార్డులను అందుకున్న ఈ గురుకుల సంస్థ ఖమ్మం జిల్లాకు రానుండటం భావి విద్యార్థులకు వరమన్నారు. గురుకుల విద్యాలయం ఏర్పాటుతో స్థానికంగా ఉద్యోగ అవకాశాలు దక్కుతాయన్నారు.

## తుళ్ళూరు భద్రయ్యకు ఘన నివాళులు

**వైరా, కెరటం న్యూస్ ప్రతినిధి:** వైరా మండలం వల్లాపురం గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ సానుభూతిపరులు తుళ్లూరు భద్రయ్య(75) గురువారం తెల్లవారుజామున ఆకస్మికంగా మరణించారు. మృతునికి భార్య, ఒక కుమారుడు ఉన్నారు. కుమారుడు తుళ్ళూరి హనుమంతరావు ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. యుటిఎఫ్ సంఘం నాయకునిగా ప్రభుత్వ పాఠశాలలు, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నారు. తుళ్లూరు భద్రయ్య మరణం సమాచారం తెలియగానే సిపిఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, వైరా నియోజకవర్గం ఇన్చార్జి భూక్యా వీరభద్రం,



బొంతు రాంబాబు, వైరా రూరల్ మండల కార్యదర్శి తోట నాగేశ్వరరావు భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. విరితోపాటు మండల కార్యదర్శివర్గ సభ్యులు బాజోజు రమణ, తూము సూధకర్, కిలారు శ్రీనివాసరావు, పట్టణ కమిటీ సభ్యులు గుడిమెట్ల రజిత, గుడిమెట్ల మోహన్ రావు, రైతు సంఘం జిల్లా నాయకులు వనమా చిన్న సత్యనారాయణ, ఎ.వెంకటేశ్వరరావు, ధర్మారావు, కొమ్మినేని రమేష్ తదితరులు నివాళులు అర్పించారు.

# పద్మశాలి కుటుంబాలకు అండగా ఉంటాం



- **మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందించిన కమర్తపు మురళి**

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ :** పుట్ట సమ్మక్క(23) 18 డివిజన్ శ్రీరామ్ నగర్ రోడ్ నెంబర్ 10, మిట్ట కోలు పూలమ్మ(76) 25 డివిజన్ పాక బండ బజార్ కుటుంబాలకు ఆర్థిక సహాయం ఒక్కొక్క కుటుంబానికి రూ .6000 లు చొప్పున రూ.12000 అందించిన ఖమ్మం జిల్లా పద్మశాలి సంఘం ఈ కార్యక్రమానికి ఆర్థిక సహకారం అందించిన వారు ఖమ్మం నియోజకవర్గ కమిటీ,ఉద్యోగ విభాగం ,విశ్రాంత ఉద్యోగ విభాగం వారు. ఖమ్మం జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కమర్తపు మురళి మాట్లాడుతూ గత 15 సంవత్సరాల నుండి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము పద్మశాలి కుల బాంధవులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని



తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా పద్మశాలి సంఘ ప్రధాన కార్యదర్శి చిలకమర్రి శ్రీనివాస్ బాబు, ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్ష కార్యదర్శులు పెండం జనార్ధన్ బండారు శ్రీనివాసరావు విశ్రాంత ఉద్యోగ విభాగ అధ్యక్ష కార్యదర్శులు దుస్స సత్యనారాయణ, పిల్లలమర్రి కొండల రావు, యూత్ విభాగ అధ్యక్షుడు పులిపాటి సంపత్ కుమార్ మసనం శివ, గురు లింగం, వరప్రసాద్, పాపారావు, కమర్తపు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రేపు గుండె 2డి ఎకో పరీక్షలు ఉచితం

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** నెల నెలా ఉచిత మెడికల్ క్యాంపులో భాగంగా ఈనెల మొదటి శనివారం ఖమ్మం మంచికంటి పంక్షన్ లో గుండెకు సంబంధించిన 2డి ఎకో పరీక్షలు పూర్తిగా ఉచితంగా నిర్వహిస్తున్నట్లు, ఈ అవకాశాన్ని నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సీపీఎం పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై విక్రమ్, బీవీకే ట్రస్ట్ చైర్మన్ వై శ్రీనివాసరావు కోరారు. గురువారం మెడికల్ క్యాంపు నిర్వహణ కమిటీ సమావేశం మాజీ కౌన్సిలర్ నర్రా రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ప్రముఖ హాస్పిటల్ స్తంభాద్రి హాస్పిటల్ సౌజన్యంతో గుండె సంభందించి 2డి ఎకో పరీక్షలు ఉచితంగా చేయడంతో పాటు ఆర్థో, న్యూరో, యూరాలజిస్ట్, జనరల్ ఫిజిషియన్ పరీక్షలు కూడా ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే వీటికి సంబంధించి మందులు కూడా ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుంది అని, నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే, అమరజీవి బోడేపూడి వెంకటేశ్వరరావు బీవీకే ట్రస్ట్ కమిటీ మరియు %జూవీ% పార్టీ ఖమ్మం టూ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో గత ఏడు సంవత్సరాలుగా ఉచితంగా బిపి, షుగర్, పక్షవాతం పేషెంట్లకు నెలకు సరిపడా మందులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఈ వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు, టిఫిన్ సౌకర్యం కూడా ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. జిల్లా ప్రజలు ఈ మెడికల్ క్యాంపు ను జయప్రదం చేయాలని కోరారు. ప్రముఖ డాక్టర్లు మేదరమేట్ల అనిల్ కుమార్, పేర్ల హర్షతేజ, గుమ్మడి రాఘవేంద్ర, గట్టినేని సురేష్, డోగిపర్తి కృష్ణ సుమంత్,చీకటి భారవి, కొల్లి అనుదీప్, రావెళ్ళ రంజిత్, పిల్లలమర్రి సుబ్బారావు, గుడిపూడి రాజేష్, జెట్ల రంగారావు పాల్గొంటారు అని తెలిపారు. ప్రతి నెలా చెవి, ముక్కు, గొంతు, కండ్లు డాక్టర్ కూడా అందుబాటులో వుంటారు అని తెలిపారు. ఖమ్మం జిల్లాలో నిరాఘాటంగా, ఉచితంగా కొనసాగుతున్న ఏకైక మెడికల్ క్యాంపు ఇది మాత్రమే అని, గత కొన్ని సంవత్సరాలుగా ఈ వైద్య సేవలు అందిస్తున్నాము అని వారు పేర్కొన్నారు. ఈనెల ముఖ్య అతిథిగా సీపీఎం పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పాల్గొంటారు అని తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, నాయకులు వాసిరెడ్డి వీరభద్రం, అఫ్జల్, కృష్ణారావు, పి ఝూన్సీ, పి వాసు, %జఉ% భద్రం, గుమ్మడి బిక్షం, జె వెంకన్న బాబు తదితరులు పాల్గొన్నారు

## నగరంలో గుంతలు పూడ్చచండి...సీపీఎం



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** ఖమ్మం నగరంలో ప్రధాన రహదారులపై పెద్ద ఎత్తున గుంతలు ఏర్పడ్డాయి అని, వెంటనే అధికారులు స్పందించి వాటిని వెంటనే పూడ్చాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై విక్రమ్ డిమాండ్ చేశారు. గురువారం నూతన బస్టాండ్ ఎన్ ఎస్ టీ రోడ్ పై బాగా లోతుగా వున్న గుంతలను సీపీఎం పార్టీ బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా వై విక్రమ్ మాట్లాడుతూ ఈమధ్య పడిన వర్షాలకు ఖమ్మం నగరంలో ప్రతి గల్లీలో అలాగే ప్రధాన రోడ్లపై పెద్ద గుంతలు ఏర్పడ్డాయి అని తెలిపారు. టూ వీలర్ వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అని, ఒకో సందర్భంలో అదుపు తప్పి కింద పడుతున్నారు అని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సమస్యలపై మేయర్‌కు వినతిపత్రాలు ఇచ్చినట్లు తెలిపారు. వెంటనే గుంతలు పూడ్చేందుకు ఖమ్మం కమిషనర్, మేయర్, అధికా రులు స్వయంగా కలుగజేసుకుని అందుకు తగిన నిధులు మంజూరు చేసి సమస్యలు పరిష్కారం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ టూ టౌన్ కార్య దర్శి బోడపట్ల సుదర్శన్, నాయకులు జె వెంకన్న బాబు, భుక్యా ఉపేంద్ర నాయక్, హుస్సేన్, భద్రం, డి నాగరాజు, మల్లికార్జున్ రెడ్డి, నాగేశ్వరరావు, షఫీ , రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మధిరలో విస్తృతంగా పర్యటించిన మల్లు నందిని





**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి:** మధిర పట్టణంలో ఆరోగ్య సమస్యల తో విశ్రాంతి తీసుకుంటున్న పలువురు నాయకులను పరామర్శించిన డిప్యూటీ సీఎం మల్లుబట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మధిర మాజీ సొసైటీ అధ్యక్షులు రంగా అప్పారావుని, కౌన్సిలర్ కట్టా గాంధీని, 18 వార్డుకు చెందిన బాహటం శ్రీనివాసరాజు లను పరామర్శించి ఆరోగ్య క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి నాయకుడిని కార్యకర్తను కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సురంశెట్టి కిషోర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రంగా హనుమంతరావు మున్సిపాలిటీ కౌన్సిలర్ కోన ధని కుమార్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దార బాలరాజు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అద్దంకి రవికుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సూరం శెట్టి నాగభూషణం, నిడమనూరు వంశీకృష్ణ, షేక్ జహంగీర్, తలుపుల వెంకటేశ్వర్లు, మున్సిపాలిటీ మాజీ చైర్మన్ మొండితోక నాగరాణి, టీవీ రెడ్డి గుండె మెడ బాలాజీ, ఆది మూలం శ్రీనివాసరావు తదితరులు పాల్గొని పరామర్శించారు.

# సీఎం రేవంత్ వ్యాఖ్యలకు ఖమ్మంలో బీఆర్ఎస్ నిరసన

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** ఖమ్మం బీఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సెంటర్ నందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేయబోతుండగా పోలీసులు అడ్డుకొని వాటిని లాక్కొని వెళ్లారు అయినా కార్యకర్తలు అంతటితో ఆగక రేవంత్ రెడ్డి డౌన్ డౌన్ అంటూ ఫోటోలను కలర్ ప్రింట్లు తీసుకొచ్చి వాటికి నిప్పంటిచ్చే ప్రయత్నం చేశారు పెద్ద ఎత్తున టిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళా నాయకురాలు నిరసనలు తెలిపారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఇది యావత్ మహిళా లోకానికి జరిగిన అవమానం ముఖ్యమంత్రి గారు వెంటనే టిఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ, పదేళ్ల టిఆర్ఎస్ పాలనలో అసెంబ్లీ సమావేశాలు ఎంతో హుందాగా నిర్వహించడం జరిగింది. ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచింది, సభ సాంప్రదాయాలను తుంగలో తొక్కుతూ ప్రతిపక్షాల గొంతును నొక్కుతూ కాంగ్రెస్ అనుసరిస్తున్న వైఖరి చాలా బాధాకరం గా ఉంది ,ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రతిపక్షంగా మా ఎమ్మెల్యేలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడమే తప్పా, రైతన్నల ఆత్మహత్యలు ,నేతన్నల



మరణాలు, ఆటో కార్మికుల బలవన్మరణాలపై ప్రభుత్వాన్ని నిలదీయడమే మా ఎమ్మెల్యేలు చేసిన తప్పా, విద్యార్థులు ,నిరుద్యోగుల, సమస్యల పట్ల అసెంబ్లీ సాక్షిగా గొంతెత్తటమే వారు చేసిన తప్పా, మంద బలంతో కాంగ్రెస్ ప్రదర్శిస్తున్న ఈ దురాహంకారాన్ని రాష్ట్ర ప్రజలందరూ చూస్తున్నారు కాంగ్రెస్ చేస్తున్న ఒక్కొక్క తప్పును లెక్కబెడుతున్నారు ,ఈ అహంకారపూరితమైన పోకడలను మాని ప్రజా పాలనపై సోయి పెట్టి పనిచేయాలని నిండు సభలో మా మహిళా ఎమ్మెల్యేలపై చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకొని వారికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు నాయకులు ,దాదే అమృతమ్మ, పల్లా రోసిలిన, బుర్రి వెంకట్, కూరాకుల వలరాజు, పసుమర్తి రామ్మోహన్, దండా జ్యోతి రెడ్డి, తోట వీరభద్రం, కన్నం ప్రసన్న కృష్ణ, ముక్కాల రాజేష్, దొన్వాన్ రవి, ఉద్యమ



కారులు డోకుపర్తి సుబ్బారావు, లింగన్న పోయిన సతీష్,సతీష్ గౌడ్ ,ఎస్టీ సెల్ ప్రెసిడెంట్ తొగరు భాస్కర్, ఎస్టీ సెల్ నగర అధ్యక్షుడు వాంకుడోత్ సురేష్, నగర ప్రచార కార్యదర్శి షకీనా, ఉబ్బలపల్లి నిరోషా, షేక్ అబ్బాస్, ముజాయిద్, మోటే కుమార్, ఆర్ఎంపుల వీరభద్రం, హెచ్చు ప్రసాద్, పొదిల నాగరాజు, నల్లబెల్లి గౌతం, పులిపాటి సంపత్, నెమలి ,లెనిన్ ,కిషోర్, సంగయ్య, నమవరపు ఈశ్వర్, నన్నే, ఉస్మాన్,నన్నేబోయిన సురేష్, సతీష్, వీరేందర్ గౌడ్, ఆలకుంట రవి, రామకృష్ణ, ఎల్లయ్య, నారమళ్ళ వెంకన్న, కెసిఆర్ టవర్స్ శివ, శైలజ, మాధవి,సైదా హుస్సేన్, సూత్రాల శ్రీను , గుంటి రాజు ,ఖాజాబీ ,చంద్రకాని శ్రీనివాస్, వెంకట్, పిట్టల తిరుమల్, కర్ణకోటి ఉపేందర్, కూచిపూడి కిషోర్, భరత్, బిషప్, సరాల సాయి, సూరపెల్లి ఉపేందర్,మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు

## గంజాయి డ్రగ్స్ అక్రమ వినియోగానికి అడ్డుకట్ట వెయ్యాలి



**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** భారత ప్రజా తంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ రాష్ట్ర వ్యాప్తంగా మాదక ద్రవ్యాలను అరికడదాం, సమాజాన్ని కాపాడుదాం అనే కార్యక్రమం తో యువతలో చైతన్యాన్ని నింపడానికి డివైఎఫ్ఐ అవగాహన కార్యక్రమాలలో భాగంగా మధిర సీఐ మధు చేతుల మీదుగా మాదకద్రవ్యాల పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మద్దాల ప్రభాకర్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తు, అభివృద్ధి యువతపై ఆధారపడి ఉందని దేశం ఔన్నత్యాన్ని నిలబెట్టగల శక్తి సామర్థ్యాలు యువత సొంతం అని దురదృష్టవశాత్తు నేటి యువత తమ కర్తవ్యాన్ని విస్మరించి మత్తులో తెలియాడి జ్ఞానాన్ని విచక్షణను శక్తి సామర్థ్యాలను కోల్పోయి నిర్వీర్యమై, నిస్తేజంగా మారుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు షేక్ సైదులు, డివైఎఫ్ఐ యంగ్ ఉమెన్స్ కన్వీనర్ తెల్లప్రోలు మానస, టౌన్ నాయకులు ఆనంద్, నరేష్ , వాడిత్య హరి, షేక్ ఖదర్, వాడపల్లి మురళి, పడకంటి మురళి, అంజి,కార్మిక సంఘం నాయకులు పల్లెకంటి విల్సన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును స్వాగతించిన తాండ్ర



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** ఎస్సీ, ఎస్టీ, రిజర్వేషన్ల ఉప వర్గీకరణకు సంబంధించిన సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వినోద్ రావు గారు మాట్లాడుతూ అణగారిన వర్గాల యొక్క దశాబ్దాల పోరాటానికి న్యాయం జరిగిందని అన్నారు. రాష్ట్రాలకు ఉపవర్గీకరణ అధికారం ఉందని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని చెప్పారు, సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. విద్యా ఉద్యోగాలలో రిజర్వేషన్ల కోసం ఎస్సీ ఎస్టీ వర్గీకరణ అవసరమని చీఫ్ జస్టిస్ నేతృత్వంలో ఏడుగురు సభ్యుల ధర్మాసనం 6:1 నిష్పత్తిలో తీర్పు వెలువరించింది అని వర్గీకరణ కోసం భారతీయ జనతా పార్టీ ఎంతో కృషిచేసిందని అన్నారు. ప్రధాని మోదీ చొరవతోనే ఎస్సీ, ఎస్టీ, రిజర్వేషన్ల ఉప వర్గీకరణ సాధ్యమైందని అన్నారు. గత పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో హైదరాబాద్ వేదికగా మందకృష్ణ మాదిగ గారి అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో నరేంద్ర మోడీ గారు మాట్లాడుతూ ఎన్ని ఆటంకాలు ఎదురైనా ఎస్సీ వర్గీకరణ చేసి తీరుతామని హామీ ఇచ్చారని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు, అలాగే ఎస్సీ, ఎస్టీ, వర్గీకరణకు మోదీ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ప్రధాని మోదికి ధన్యవాదాలు తెలియజేశారు. ఒక పోరాటంలో న్యాయం జరుగుతుంది అని భవిష్యత్ తరాలకు ఈ తీర్పు ఆత్మవిశ్వాసం అందిస్తుందని ఈ విజయంలో మాదిగ ఉపకులాలు ముందడుగు వేస్తాయని, అంబేద్కర్ సాధించిన రిజర్వేషన్ ఫలాలు అందరికీ పంచడమే ఈ తీర్పు ఉద్దేశం అని, భారతీయ జనతా పార్టీ అభిమతం కూడా అదే అని ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు గారు అన్నారు. అలుపెరుగని పోరాటయోధుడు మందకృష్ణ మాదిగ గారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని ఈ సందర్భంగా తెలియజేశారు సుప్రీంకోర్టు తాజా తీర్పును తెలంగాణ రాష్ట్రంలో విద్య ఉద్యోగ నియామకాలలో అమలు చేయాలని అన్నారు. ఈ సందర్భంగా వర్గీకరణకోసం పోరాటం చేసి అసువులు బాసిన ప్రతి ఒక్కరినీ గుర్తు చేసుకోవాలని కోరారు.

# ఎస్సీ వర్గీకరణ తీర్పు చారిత్రాత్మకం: మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణపై ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకం అని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సండ్ర వెంకట వీరయ్య ఖమ్మం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1965వ సంవత్సరంలో లాల్ బహుదూర్ శాస్త్రి మంత్రివర్గంలో ఎస్సీ వర్గీకరణకై తొలి అడుగులు పడ్డాయి అన్నారు. 1994 జులై 7వ తేదీన ప్రకాశం జిల్లాలోని ఈదురుమళ్ళ గ్రామంలో మంద కృష్ణ మాదిగ ఎస్సీ వర్గీకరణకు తొలి బీజం వేశారన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనకు మాజీ సీఎం కేసీఆర్ పాత్ర ఎంత కీలకమో..ఎస్సీ వర్గీకరణ ప్రక్రియలో మందకృష్ణ మాదిగ పాత్ర అంత కీలకమన్నారు. 1995 సంవత్సరంలో నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో సండ్ర




వెంకట వీరయ్య ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో మేరీ అనే యువతి ఎస్సీ వర్గీకరణకు సంబంధించి అసెంబ్లీ భవన్ పై నినాదాలు చేసిందన్నారు. అప్పటి గవర్నమెంట్ తనపై సీరియస్ అయింది అనే విషయాన్ని కూడా గుర్తు చేశారు. 2000 నుండి 2004 సంవత్సరం వరకు చంద్రబాబు ఎస్సీ వర్గీకరణ అమలు చేశారు, ఆ ఫలాలు అందుతున్న క్రమంలో సుప్రీం కోర్టు అది ఆపడం జరిగింది. అప్పుడు అమలు చేసినందుకు చంద్రబాబు గారికి ధన్యవాదాలు తెలియజేశారు. మాజీ సీఎం కేసీఆర్ కూడా అప్పటి ప్రధాని మోదీతో ఎస్సీ వర్గీకరణ ప్రక్రియకు సంబంధించి వినతి పత్రాన్ని అందజేసిన విషయాన్ని కూడా గుర్తు చేశారు. ఎస్సీ వర్గీకరణ తీర్పు ప్రతి ఒక్కరి విజయం అన్నారు. ఈ తీర్పు అనేది కొందరు విజయమో.. మరికొందరు అపజయమో కాదు అని చెప్పారు. ఎస్సీ వర్గీకరణ తీర్పు సందర్భంగా ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఇకనుంచి విద్యకు సంబంధించి, ఉద్యోగ నోటిఫికేషన్ సంబంధించి రిజర్వేషన్ ఫలాలు వర్తించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్సీ వర్గీకరణ తీర్పు శుభ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీకి, ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ప్రత్యేకంగా వారు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బెల్లం ఉమా, నాయకులు బెల్లం వేణుగోపాల్, ఉప్పల వెంకటరమణ, దోకుపర్తి సుబ్బారావు, పగడాల నరేందర్, లీనగబోయిన సతీష్, నెమలి కిషోర్, హెచ్చు ప్రసాద్ , వీరభద్రం,అనిల్ కుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కార్యాలయంలో దళారులను అరికట్టాలి: ఐఎఫ్టియు






**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** గురువారం ప్రగతిశీల భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో అసిస్టెంట్ లేబర్ కమిషనర్ కృష్ణవేణి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా భారత కార్మిక సంఘాల సమాఖ్య ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి ఐ వెంకన్న మాట్లాడుతూ రెక్కాడితే కానీ డొక్కాడని పరిస్థితిలో ఈరోజు కార్మిక వర్గం ఉన్నది. కానీ ఆ కార్మిక కుటుంబాలకు ఎంతోకొంత ఆసరాగా ఉంటుందని లేబర్ కార్డు తీసుకుంటున్నారాని కానీ ప్రస్తుతం ఖమ్మం లేబర్ కార్యాలయంలో పరిస్థితి చూస్తే శవాల మీద పేలాలు ఏరుకునే విధంగా ఉందని వారు అన్నారు. లేబర్ కార్డు అప్లై చేసుకోవాలి అంటే 110 రూపాయలు మీ సేవ ఖర్చులతో కలుపుకొని 200 రూపాయల లోపు మాత్రమే ఉంటుంది కానీ లేబర్ కార్యాలయ సిబ్బంది ప్రోత్సాహంతో దళారులు 500 రూపాయల నుండి మొదలుకొని 2000 రూపాయలు కార్మికుల దగ్గర నుండి వసూలు చేస్తూ కార్మిక వర్గాన్ని మోసం చేస్తున్నారని, క్లెయిమ్ ల విషయానికి వస్తే సగానికి సగం డబ్బులు దళారుల చేతులు పడుతుంది ఇదేంటని అడిగితే లేబర్ కార్యాలయంలో మేము ఇవ్వాలని చెపుతున్న దృశ్యాలు ఖమ్మం జిల్లాలో అనేకం ఉన్నాయన్నారు. ఇప్పటికైనా దళారీ వ్యవస్థను అరికట్టి కార్మికులకు న్యాయం చేయాలని, మీసేవ కేంద్రంతో సంబంధం లేకుండా ప్రతి నెల కొత్త లేబర్ కార్డుల క్యాంపు ఏర్పాటు చేయాలని,పెండింగ్ లో ఉన్న క్లెయిములు వెంటనే పరిష్కరించాలని,నిజమైన కార్మికులను గుర్తించుటకు కార్మిక సంఘాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, భవన నిర్మాణ కార్మికులకు రక్షణ పరికరాలు ఇవ్వాలని, సంక్షేమ పథకాలను మెరుగుపరచాలని వారు డిమాండ్ చేశారు.లేనియెడల దశల వారి కార్యక్రమాలతో పాటు పెద్ద ఎత్తున లేబర్ కార్యాలయాన్ని కూడా ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు షేక్ సుబహాన్ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బోడ నాగేశ్వరరావు గుగులోత్ పటేల్ ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు గౌని మోహన్ రావు. రాజు.సైదారావు. సతీష్. అశోక్. హరీష్. ఉపేందర్.దాసు తదితరులు పాల్గొన్నారు.

# బాబా గుడిలో ముస్లిం దంపతుల అన్నదానం

**ఖమ్మం లీగల్, కెరటం న్యూస్ ప్రతినిధి:** గురువారం స్థానిక కవిరాజ్ నగర్లో గల సాయిబాబా దేవాలయంలో ముస్లిం దంపతులైన మల్సూర్, సైదాబీ లు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు... ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా నిత్యం సాయిబాబాను పూజిస్తున్నామని, అన్ని దానాల్లో కల అన్నదానం మిన్న కాబట్టి పేదలకు అన్నదానం చేయడం చాలా సంతృప్తిగా



ఉందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బీ ఆర్ ఎస్ లీగల్ సెల్ నాయకులు ఉబ్బాల్లపల్లి. నిరోషా చౌదరి మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమం చేయటం అభినందనీయం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నేరెళ్ల శ్రీనివాసరావు, న్యాయవాదులు మామిడి హనుమంతరావు, మద్రి ప్రకాష్ వలరాజు చారి తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీలు తక్షణమే అమలు చేయాలి..

- సిపిఐ ఎంఎల్ మాస్ లైన్




**చింతకాని, కెరటం న్యూస్:** కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి చేసిన వాగ్దానాలు ఆరు గారెంటీయులైన రేషన్ కార్డులు కొత్త పెన్షన్లు ఇల్లు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని అర్హులైన ప్రతి ఒక్కరికి వేసిన కార్డులు ఇవ్వాలని ప్రభుత్వ వాగ్దానం ప్రకారం వితంతు వృద్ధాప్య వికలాంగ తదితర పెన్షన్లు తక్షణమే మంజూరు చేయాలని తరలి సమస్యలను వెంటనే పరిష్కరించాలని వ్యవసాయ కార్మికులకు ప్రకటించిన 12000 రూపాయల జీవన భృతిని వెంటనే అమలు చేయాలని నిరుద్యోగ ఖాళీలపై శ్వేత ప్రకట శ్వేత పత్రం ప్రకటించి జాబ్ కాలనీ విడుదల చేయాలని అన్నారు. కౌలు రైతులందరికీ రైతు భరోసా అందించాలని కవులు రైతులకు నిర్దిష్ట గుర్తింపు కార్డులు ఇస్తామని ఎన్నికల్లో వాగ్దానం చేసిన వాగ్దానాలను తక్షణమే అమలు చేయాలని రైతాంగని ప్రకటించిన రెండు లక్షల రుణమాఫీని వాయిదాల పద్ధతిలో కాకుండా వెంటనే ఇవ్వాలని 9 నెలలు పూర్తయిన ప్రభుత్వం ఇంకా పాత ప్రభుత్వాలపై నెపం మోపుతూ సంక్షేమ పథకాలను అమలు చేయటం లేదని తక్షణమే చేసిన వాగ్దానాన్ని అమలు చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా నాయకులు కేకే శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత రైతు సంఘం ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి చింతకాని మండల సిపిఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఇన్చార్జి కోలేటి నాగేశ్వరరావు మరియు వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు పార్టీ కార్యకర్తలు మురళి మేకల నాగరాజు బైరు నాగ సురేష పాల్గొన్నారు.

## మండల సమస్యల పరిష్కారం కోరుతూ బిఆర్ ఏస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా



**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం:** దుమ్ముగూడెం మండల ప్రజా సమస్యల పరిష్కారం కోరుతూ దుమ్ముగూడెం మండల బి అర్ ఎస్ పార్టీ శ్రేణులు మండల పరిధి తూరుబాక గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పిలుపుమేరకు చేపట్టిన ఈ ధర్నా కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శికి సమస్యలతో కూడిన మెమోరాండ అందజేశారు. అనంతరం ధర్నాను ఉద్దేశించి పార్టీ మండల అధ్యక్షులు ఆన్నే సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గ్రామ పంచాయితీలను నిర్వీర్యం చేస్తుందని పంచాయతీల పాల కవర్గాల పదవీకాలం అయిపోయి ఏడు నెలల కావొస్తున్న గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించలేని అసమర్థ ప్రభుత్వం అని ఆరోపించారు.

## ఆగస్టు 18న జరుగు సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని జయప్రదం చేయండి



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** ఖానాపురం హవేలీ మందా రామారావు అధ్యక్షతన పూలే అంబేద్కర్ అధ్యయన వేదిక ఆఫీసులో ఆగస్టు 18 సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా జరుగు సదస్సును జయప్రదాన్ని కోరుతూ. కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పాలేరు కాంటెస్ట్ ఎమ్మెల్యే అల్లిక వెంకటేశ్వరరావు యాదవ్ గారు మాట్లాడుతూ. బహుజన రాజ్య పితామహుడు సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా కుల జనగణన, బీసీల రిజర్వేషన్ పై జరుగు ఈ సదస్సును అన్ని బహుజన కులాలు జయప్రదం చేయాల్సిన బాధ్యత ఉంది అన్నారు. కుల గణన నిర్వహించాకనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ యాదవ సంఘం నాయకులు భారీ మల్సూర్ మాట్లాడుతూ ఐదు శాతం లేని అగ్రకులాలకు 10 శాతం రిజర్వేషన్ సాధించుకోవడం వల్ల ఎస్సీ ఎస్టీ బీసీల రిజర్వేషన్ కనుమరుగైపోయింది.. తద్వారాబహు జన పిల్లలు విద్యకు దూరమయ్యారు. ఈ కార్యక్రమంలో బహుజన నాయకులు పేల్లుల్ల విజయ్ కుమార్, గన్ను దెబ్బ రాష్ట్ర నాయకులు వల్లెపు సోమరాజు, ముదిరాజ్ నాయకులు లింగన బోయిన లక్ష్మణ్, బహుజన ముక్తి పార్టీ జిల్లా నాయకులుమట్టి ప్రసాద్,పాల్గొన్నారు.

## వర్గీకరణ తీర్పుకు మాల మహానాడు నిరసన



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** ఎస్సీ వర్గీకరణ తీర్పుకు వ్యతిరేకంగా ఖమ్మం జిల్లాలో మాల మహానాడు ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్ నందు భారీ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు ఈ కార్యక్రమములో మాల మహానాడు సీనియర్ నాయకుడు గుంతేటి వీరభద్రం మాట్లాడుతూ క్రితంలో ఎస్సీ వర్గీకరణ చేసే హక్కు రాష్ట్రానికి లేదని ఇదే సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును మర్చిపోయి అదే సుప్రీంకోర్టు రాష్ట్రానికి వర్గీకరణ చేసే హక్కు కల్పించడం ఎంతవరకు సబబు అని గుంతేటి వీరభద్రం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు ఖమ్మం నగర అధ్యక్షుడు తురక నాగేశ్వరరావు ప్రధాన కార్యదర్శి కొప్పుల లక్ష్మీ నరసింహారావు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దాసరి శ్రీనివాస్ స్టీరింగ్ కమిటీ సభ్యులు కొరివి దయానంద్ ఉపాధ్యక్షులు కరాటే వేణు కర్నే రాములు నగర వర్కింగ్ ప్రెసిడెంట్ పేర మల్లయ్య ఉపాధ్యక్షుడు తలారి రాధాకృష్ణ బండ్ల జ్యోతి కోశాధికారి ఎజ్జు ఏలియా ప్రచార కార్యదర్శి జమ్మి వీరబాబు పాల్గొన్నారు.

# గడ్డకట్టిన సిమెంట్, డస్ట్ పౌడర్...

- **నాసిరకంగా గిరిజన భవనం నిర్మాణం**
- **పట్టించుకోని ఐటిడిఏ, గిరిజన శాఖ అధికారులు**
- **నాసిరకం పనులుపై విచారణ చేయాలి**
- **తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం**

**వైరా, కెరటం న్యూస్ ప్రతినిధి:** గిరిజన నియోజవర్గం వైరా కేంద్రంలో గిరిజనుల కొరకు మంజూరైన గిరిజన భవన్ కోటి 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మాణం జరుగుతుంది. ఆరు సంవత్సరాల నుండి పూర్తి కాకుండా అసంపూర్తిగా పనులు జరుగుతున్నా యి. గురువారం తెలంగాణ గిరిజన సంఘం, సిపిఐ(ఎం) పార్టీ నాయకులు నిర్మాణ పనులను పరిశీలించారు. నిర్మాణాలు కోసం



ఉపయోగిస్తున్న సిమెంటు కాలం చెల్లిన గడ్డకట్టిన సిమెంటు తోపాటు డస్టు పౌడర్ వాడకాన్ని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆయనతోపాటు సిపిఎం వైరా పట్టణ, రూరల్ కార్యదర్శులు సుంకర సుధాకర్, తోట నాగేశ్వరరావు, విప్పలమడక మాజీ సర్పంచ్ పారుపల్లి కృష్ణారావు పనులను పరిశీలించారు. కాంట్రాక్టర్ అందుబాటులో లేరు, పర్యవేక్షణ చేసే గిరిజన శాఖ, ఐటిడిఏ అధికారులు ఎవరూ లేరు. నాసిరకం పనులు చేసిన కాంట్రాక్ట్ పై చర్యలు తీసుకోవాలని, బాధ్యత వహించాల్సిన పర్యవేక్షణ అధికారి, ఐటిడిఏ గిరిజన ఇంజనీర్ కూడా లేకపోవడంతో, కాంట్రాక్టర్, అధికారులు కలిసి నాసిరకంగా పనులు చేయిస్తున్నారని వారు ఆరోపించారు. ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ (పిఓ), జిల్లా కలెక్టర్ స్పందించి గిరిజన భావనం నిర్మాణంపై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఐటీడీఏ డిఇతో ఫోన్ లో నాయకులు మాట్లాడారు. గడ్డ కట్టిన 15 సిమెంటు బస్తాలను వాడకుండా ఉండాలని నాయకులు బయటికి తీయించారు. నాణ్యమైన సిమెంట్ తో పాటు నాసిరకం పనులు లేకుండా నాణ్యతగా కూడిన పనులు చేయిస్తామని, ఆయన హామీ మేరకు తిరిగి పనులు చేయటానికి నాయకులు అనుమతి ఇచ్చారు. ఐటిడిఏ అధికారుల పర్యవేక్షణలో గిరిజన భవన్ నిర్మాణం పూర్తి చేయాలని డిఇను భూక్యా వీరభద్రం కోరడంతో ఆయన అంగీకరించారు. నాణ్యతతో నిర్మాణం చేపట్టకపోతే ఆందోళన చేస్తామని భూక్యా వీరభద్రం హెచ్చరించారు.

## మాదినేని భారతమ్మ మృతికి సిపిఎం జిల్లా కమిటీ సంతాపం

- **నివాళులర్పించిన తమ్మినేని, నున్నా**





**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మాదినేని రమేష్ మాతృమూర్తి మాదినేని భారతమ్మ (80 సం.లు) ఈ రోజు ఖమ్మంలో మరణించారు. సిపియం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు లు ఆమె మృతదేహాన్ని గురువారం సందర్శించి నివాళులర్పించా రు. సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్ తల్లి మాదినేని భారతమ్మ అకాల మరణం పట్ల సిపియం జిల్లా కమిటీ సంతాపం కుటుంబా నికి సానుభూతి తెలియ జేసినట్లు పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తెలియజేశారు. భారతమ్మ వామపక్ష కుటుంబాల నుండి వచ్చారని, అభ్యుదయ భావాలు కలిగిన ఆమె, పిల్లలను కూడా వామపక్ష భావాలవైపు నడిపించారని, వారి పెద్ద కుమారుడు రమేష్ ప్రస్తుతం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడుగా, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడుగా పనిచేస్తున్నారని తెలిపారు.నివాళులర్పించిన వారిలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, యర్రా శ్రీకాంత్, ఎం.సుబ్బారావు, పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బుగ్గవీటి సరళ, వై.విక్రం, కళ్యాణం వెంకటేశ్వరరావు, సిహెచ్.కోటేశ్వ రరావు, బొంతు రాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు యర్రా శ్రీనివాసరావు, ఆర్.ప్రకాష్, ఎస్.కె.బషీరుద్దీన్, కుటుంబ రావు, వర్మ, ఎస్.కె.వి.ఎ.మీరా, సత్తెనపల్లి శ్రీను, ప్రతాపనేని వెంకటేశ్వరరావు, పి.సంగయ్య,తదితర నాయకులు నివాళు లర్పించారు.

## రుణమాఫీ విషయంలో సమన్వయంతో పనిచేయాలి

- **రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల**





**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు రుణమాఫీ విషయంలో రైతుల్లో నెలకొన్న సందేహాలు తీర్చేందుకు వ్యవసాయ శాఖా అధికారులు, బ్యాంకు అధికారులు సమన్వయంతో పనిచేసి, రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. రైతు రుణమాఫీ విషయమై రైతులు కొత్వాల ను సంప్రదించగా గురువారం ఆయన స్థానిక వ్యవసాయ శాఖా కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖా అధికారులతో కొత్వాల మాట్లాడుతూ రేషన్ కార్డు లేని వారు, ఆధార్ కార్డులో పొరపాట్లు దొర్లి అర్హులైన రైతులకు కూడా రుణమాఫీ కానీ వారు వివరాలు, వాటి సవరణలు రైతులకు వివరించాలన్నారు. పట్టాదారు పాస్ బుక్ ఉండి కూడా రుణమాఫీ కానీ వారి నుండి డాక్యూమెంట్లు తెప్పించి, నివేదికలు తయ్యారు చేయాలన్నారు. పాస్ బుక్ ఉండి కూడా రుణమాఫీ కానీ రైతులు తమ పాస్ బుక్, ఆధార్ కార్డు సొసైటీ కార్యాలయంలో సమర్పించాలన్నారు. లీడ్ బ్యాంకు మేనేజర్ తో మాట్లాడిన కొత్వాల బ్యాంకు ల మధ్య అవగాహనా లేక రుణమాఫీ అయిన రైతుల జాబితాను ప్రకటించడం లేదని, దాని వలన రైతులు అయోమయంలో వున్నారని, వెంటనే మొదటి, రెండు దశల రుణమాఫీ అయిన రైతుల వివరాలను వెల్లడించేలా బ్యాంకు అధికారులను ఆదేశించాలని లీడ్ బ్యాంకు మేనేజర్ తో అన్నారు. ఈ మేరకు కొత్వాల ఆయనతో ఫోన్ లో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖా అధికారి శంభో శంకర్, ఏఈఓ లు భాను, శాంతి, అనురిక, సొసైటీ సీఈఓ లక్ష్మీనారాయణ, డైరెక్టర్ చౌగాని పాపారావు, కాంగ్రెస్ నాయకులు గండు భరత్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.